తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం
17 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :



## ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట (జనంసాక్షి):** సాంస్కృతిక వారసత్వానికి, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బతుకమ్మ సంబరాల్లో భాగంగా శు క్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఐక్యతను చాటే పండుగ అని,మహిళలందరూ సమిష్టిగా చేరి బతుకమ్మ ఆడటం వల్ల సమాజంలో సాంఘిక ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు.తొమ్మిది రోజుల పాటు విశిష్టమైన పేర్లతో వేడుకలు జరుపుకుంటారని, ఇందులో భాగంగా ఆరవ రోజు ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునుగు, బంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో వేడుకలు జరుపుకోవడం కన్నుల పండుగగా ఉందన్నారు.ఈ వేడుకల్లో కలెక్టరేట్ మహిళా అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద మహిళలు తగిన జాగ్రత్తలు వహించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఎల్ నినో ఎదుర్కొనేందుకు సిద్ధం..**

ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ రంగానికి అమ్మవారి ఆశీస్సులు వార్తా లోపలి పేజీలో

### కబ్జాలో లేని అక్రమ పట్టాను భూభారతిలో

## రద్దు పరచాలి సారు

- కబ్జాలో లేని భూమిని పట్టా మార్పిడి చేయించుకున్నారని ఆరోపణ
- కబ్జా లేని భూమిని భూభారతిలో తొలగించాలంటూ తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన నామోజు సువర్ణ



**మునుగోడు, అక్టోబర్ 16( జనంసాక్షి)** తమకు చెందిన వారసత్వ భూమి విషయంలో అక్రమంగా పట్టా మార్పిడి జరిగిందని, సంబంధిత భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించడంతో పాటు భూభారతి రికార్డుల్లో మిగతా 2లో



### రైతుల కష్టాలు చూడలేకే

## కేటీఆర్‌కు ట్వీట్ చేశా

### రైతు బిడ్డ అశ్విని

వార్తా లోపలి పేజీలో

## బతుకమ్మ వేడుకల్లో సౌకర్యాలు కల్పించారు

### జనంసాక్షి వార్తా కథనంతో స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్

వార్తా లోపలి పేజీలో





## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- టిజిఓస్ ఖమ్మం జిల్లా మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ఖమ్మం జిల్లా జేఏసీ నాయకులు హాజరు

**ఖమ్మం, (జనంసాక్షి) :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, మహిళా విభాగం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పారు. టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందని, పూలతో బతుకమ్మను పేర్చి ప్రకృతిని ఆరాధించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి పట్ల కృతజ్ఞతాభావం, కుటుంబ సంక్షేమం, సమాజ శ్రేయస్సు వంటి విలువలను ఈ పండుగ ప్రతిబింబిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర స్థానిక పూలతో మిగతా 2లో

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మెండుగా ఉండాలని, పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఎల్ నినో' ప్రభావం ఎదురయ్యే అవకాశం ఉన్నందున, దానిని ధీటుగా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు

ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పరిగణనలోకి తీసుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. భవిష్యత్తులో అందరికీ మంచి రోజులు రావాలని, ప్రజలందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, పరిశ్రమల శాఖ జీఎం భారతి, డిఐఈఓ సులోచన రాణి, డీఎస్సీడీఓ లత, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూవో నరసింహారావు, మహిళా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాలో లేని అక్రమ పట్టాను భూభారతిలో రద్దు పరచాలి సారు

పట్టాను రద్దు చేయాలని కోరుతూ మునుగోడు మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన నామోజు సువర్ణ (65) శుక్రవారం తహశీల్దార్ నరేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సువర్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తన భర్త నామోజు యాదయ్య ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారని పేర్కొన్నారు. తన భర్తకు మద్యం తాగించి ప్రలోభాలకు గురిచేసి, హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నామోజు వెంకటేశం తండ్రి నారయ్య సెప్టెంబర్ 2018 సంవత్సరంలో చండూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఎ 0.12 గుంటల పట్టా భూమిని తన పేరిట మార్పిడి చేయించుకున్నారని ఆరోపించారు. పట్టా మార్పిడి జరిగిన మరుసటి రోజే విషయం తెలుసుకున్న తాను, తన కుటుంబ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని తెలిపారు. సదరు భూమి తమ ఆధీనంలో లేదని, అందులో ఇప్పటికే ఇళ్లు, ఆర్‌అండ్‌బీ రహదారులు ఉన్నాయని పేర్కొంటూ, అటువంటి భూమిని ఎలా పట్టా చేయించుకున్నారని ప్రశ్నించినట్లు చెప్పారు. దీనికి నామోజు వెంకటేశం రైతుబంధు, రైతు బీమా పథకాల ప్రయోజనాల కోసమే పట్టా చేయించుకున్నానని, ఆ భూమిలో ఇళ్లు, రహదారులు ఉన్న విషయం తనకు తెలుసునని గ్రామ పెద్దల సమక్షంలో చెప్పినట్లు సువర్ణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం నామోజు వెంకటేశం తన కుమారుడు సందీప్‌తో పాటు ఇతరులకు భూమిని విక్రయించే ప్రయత్నంలో భాగంగా, తమ పాలివారు అయిన నామోజు సత్తయ్య కు 100 సంవత్సరాలుగా వారసత్వంగా వస్తున్న పట్టా భూమికి నామోజు వెంకటేశం అక్రమ హద్దులను చూపుతూ నవంబర్ 2025 సంవత్సరంలో సేల్‌డీడ్ ద్వారా పట్టా మార్పిడి చేయించుకున్నారని ఆమె ఆరోపించారు. సత్తయ్య భూమిలోకి అక్రమంగా ప్రవేశించడామే కాకుండా అడ్డుకున్న వారి కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని, ప్రస్తుతం అక్కడ ప్రహరీ గోడతో పాటు ఇల్లు నిర్మించే పనులు చేపడుతున్నారని సువర్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు.

అధికారులు సంబంధిత రెవెన్యూ రికార్డులు, పట్టా పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఆమె కోరారు. వివాదాస్పద భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అక్రమంగా జరిగిన పట్టా మార్పిడిని రద్దు చేసి భూభారతి రికార్డులను సరిచేయాలని తహశీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.

# రైతులను తక్షణమే ఆదుకోవాలి

### ఎకరానికి రూ.40 వేల ఆర్థిక సాయం అందించాలి

### బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏరుకొండ అబ్బయ్య డిమాండ్

**మర్రిగూడ, అక్టోబర్ 16 (జనంసాక్షి)**



తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు పంటలు సాగు చేయవద్దంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏరుకొండ అబ్బయ్య స్పందించారు. రైతులు పంటలు సాగు చేయకుండా తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆయన ప్రశ్నించారు. రైతులు దేశానికి వెన్నెముక అని, అలాంటి రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితులు ఏర్పడితే వారి కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను ప్రభుత్వం అర్థం చేసుకొని తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**ఎకరానికి రూ.40 వేల సాయం ప్రకటించాలి**

రైతుల జీవనోపాధికి భరోసా కల్పించేందుకు ప్రతి రైతుకు ఎకరానికి రూ.40 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఏరుకొండ అబ్బయ్య ప్రభుత్వాన్ని కోరారు. రైతుబంధు పథకం తరహాలో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలను సంక్షోభంలోకి నెట్టకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతులను ఆదుకోవడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని, రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఏరుకొండ అబ్బయ్య కోరారు..

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

బతుకమ్మలను పేర్చడం తెలంగాణ గ్రామీణ జీవన సౌందర్యానికి, స్థానిక జీవవైవిధ్యానికి నిదర్శనమని తెలిపారు. టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, సామాజిక సమైక్యతకు ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. తరతరాలుగా మహిళలు తమ సంస్కృతి, సంప్రదాయాలను పాటల రూపంలో, ఆచారాల రూపంలో భావితరాలకు అందిస్తున్నారని, ఇటువంటి పండుగలు తెలంగాణ వారసత్వ సంపదను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. టీఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనలో మహిళా ఉద్యోగులు నిర్వహిస్తున్న పాత్ర ఎంతో కీలకమైనదని, విధి నిర్వహణలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు కుటుంబ, సామాజిక బాధ్యతలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళల సేవలు అభినందనీయమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. ఉద్యోగినులు తమ దైనందిన విధుల ఒత్తిడిని పక్కనపెట్టి, ఒకే వేదికపై సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం మహిళా సాధికారతకు, పరస్పర సహకారానికి, ఆత్మీయ బంధాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. టీజీవో మహిళ అధ్యక్ష కార్యదర్శులు, జి.ఉషశ్రీ, పి సుధారాణి మాట్లాడుతూఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర పరిచయాలను బలోపేతం చేస్తాయని, ఉద్యోగుల మధ్య స్నేహభావం, సహకారం, పరస్పర గౌరవం పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండటం ద్వారా కార్యాలయాల్లో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని, సమిష్టి కృషితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాల మధ్య ఐక్యత ఎంతో అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యలపై సమిష్టిగా స్పందించడానికి, పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఉద్యోగుల వృత్తిపరమైన ప్రయోజనాలతో పాటు వారి సాంస్కృతిక, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యత నిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఉద్యోగుల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం, సహకారం మరింత బలపడినప్పుడే సంఘటిత శక్తి పెరుగుతుందని, ఐక్యతతోనే ఉద్యోగుల సంక్షేమం, ప్రజాసేవ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు మన పండుగల విశిష్టతను పరిచయం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐకమత్యంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ, ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ బతుకమ్మ సంబరాలకు కొనిదెన శ్రీనివాసరావు కార్యదర్శి టిఎన్జీవో, ప్రమీల డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, నీరజ ప్రిన్సిపాల్, ప్రమీల అధ్యక్షులు జిజేఎల్ఏ, అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేందర్ అసోసియేట్ అధ్యక్షులు, సూరంపల్లి రాంబాబు కోశాధికారి, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు రంజాన్ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యక్షులు హౌస్ బిల్డింగ్ సొసైటీ, డాక్టర్ పి. విజయ్ కుమార్ కార్యదర్శి, తాలూరి శ్రీకాంత్ టీఎన్జీవో నాయకులు, కే రుక్మారావు అధ్యక్షులు హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, కోడి లింగయ్య గౌరవాధ్యక్షులు ఫోర్త్ క్లాస్ అసోసియేషన్, బిక్కు అధ్యక్షులు, కాంపాటి వెంకటరమణ కార్యదర్శి, పొట్ట పెంజర్ రామయ్య , షేక్ రంజాన్ అధ్యక్షులు యుటిఎఫ్ , గ్రామపంచాయతీ అసోసియేషన్ గురుమూర్తి, నాగులు మీరా, ఎస్ సుధాకర్ అధ్యక్షులు మున్సిపల్ అసోసియేషన్, బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ అసోసియేషన్, టీజీవో నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, కరుణశ్రీ, జి.రమేష్, మోదు వెంకటేశ్వర్లు, డాక్టర్ బురుగు శ్రీనివాసు, కరుణశ్రీ,అరుణ జ్యోతి, రాంబాబు డిపిఓ, ఎస్కె గౌస్, టీజీవోఖమ్మం జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ , ఖమ్మం జిల్లా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలతో, ఉత్సాహభరితమైన పాల్గొనికతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# రైతుల కష్టాలు చూడలేకే కేటీఆర్‌కు ట్వీట్ చేశా: రైతు బిడ్డ అశ్విని

### పోచంపల్లి గ్రామాన్ని సందర్శించి భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**గుర్రంపోడు, అక్టోబర్ 16, (జనంసాక్షి)**

సాగునీరు, విద్యుత్ కొరతతో పంటలు ఎండిపోతూ రైతాంగం అల్లాడిపోతున్న తరుణంలో నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డ బైరు అశ్విని సోషల్ మీడియా వేదికగా చేసిన పోరాటం ప్రాధాన్యత సంతరించుకుంది. తమ గ్రామంలోని పంటల పరిస్థితిని వివరిస్తూ ఆమె ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు పంపిన సందేశంపై పార్టీ నాయకత్వం తక్షణమే స్పందించింది. కేటీఆర్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పోచంపల్లి గ్రామానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ముందుగా నోముల భగత్ ఆ గ్రామ రైతు బిడ్డ బైరు అశ్వినిని కలిసి, ఆమె ట్విట్టర్‌లో కేటీఆర్‌కు పంపిన సందేశం వెనుక ఉన్న కారణాలను, గ్రామంలో నెలకొన్న తీవ్రమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అశ్విని మాట్లాడుతూ, “మా నాన్న పడుతున్న కష్టాలను, మా గ్రామంలోని రైతులు నీరు లేక పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూసి తట్టుకోలేకపోయాను. అందుకే మా బాధను పెద్ద సార్ల దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ట్విట్టర్‌లో మెసేజ్ చేశాను” అని తన ఆవేదనను పంచుకున్నారు. అనంతరం గ్రామ రైతులు మాజీ ఎమ్మెల్యే వద్ద తమ కష్టాలను



చెప్పుకున్నారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్యమైన కరెంట్ వచ్చేదని, తాము పొలాల దగ్గరకు వెళ్లి చూడకపోయినా పంటలు ఎంతో సస్యశ్యామలంగా పండేవని గుర్తుచేసుకున్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగునీరు లేక తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి చామలేడు గ్రామం నుండి సుమారు 5 కిలోమీటర్ల మేర పైపులు వేసుకుని నీటిని తెచ్చుకుంటున్నామని, అయితే కనీసం రెండు మూడు గంటలు కూడా కరెంట్ ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఇచ్చే కొద్దిపాటి కరెంట్ కూడా పైపుల సగానికి రాకముందే నిలిచిపోతోందని కన్నీరు పెట్టుకున్నారు. రైతుల మరియు అశ్విని మాటలను పూర్తిగా ఆలకించిన నోముల భగత్ వారికి ధైర్యం చెప్పారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రిని బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ప్రాధాన్యత క్రమంలో పోచంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను సంపూర్ణంగా పూర్తి చేసి తీరుతామని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన ఈ భరోసాతో పోచంపల్లి గ్రామ రైతులు, అశ్విని కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ఉద్యమకారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై దుష్ప్రచారం మానుకోవాలి!

○ భారత పౌరుల ఓట్లు తొలగించలేదు..

○ ఓటర్లకు మరో అవకాశం..

**చింతపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

ఎన్నికల సంఘం చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తుటుపల్లి రవికుమార్ అన్నారు. ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిర్వహించే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరుసగా పలుమార్లు ఎన్నికల్లో విజయం సాధించినప్పుడు ఎస్ఐఆర్‌పై అనుమానాలు వ్యక్తం చేయలేదని, బీజేపీ విజయం సాధించినప్పుడు మాత్రం అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భారత పౌరుల ఓట్లు తొలగించలేదని, చనిపోయినవారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, అర్హత లేని వ్యక్తులకు సంబంధించిన ఓట్లను మాత్రమే తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు.అర్హులైన ఓటర్లకు మరో అవకాశంఓటర్ల జాబితాలో అర్హులైన భారత పౌరుల పేర్లు పొరపాటున లేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవికుమార్ తెలిపారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక డ్రైవ్ ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించి, వారి పేర్ల నమోదుకు అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సవాల్ విసిరారని, ఓట్లు తొలగిపోయాయని చెబుతున్న వారు బాధిత ఓటర్లను చూపించాలని కోరినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనవసర అనుమానాలు సృష్టించకుండా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై వాస్తవాలను వెల్లడించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ కోరారు...ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నరసింహ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడపు రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సతీష్ యాదవ్, గుండ్లపల్లి లక్ష్మణ్, పాల్గొన్నారు..



## డెంగ్యూ కేసు నమోదైన నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరం

**చింతలపాలెం (జనంసాక్షి)**



చింతలపాలెం మండలం, నక్కగూడెంలో డెంగ్యూ కేసు నమోదైన నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 96 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చగా, జ్వర లక్షణాలున్న 40 మందికి డెంగ్యూ పరీక్షలు చేశారు. ఎవరికీ డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ కాలేదు.రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి, దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోత్ శ్రీను, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భూక్యా సుధాకర్ నాయక్, ఎం.ఎల్.హెచ్.పీలు డాక్టర్ నిఖిల్ నిరుపమ్, డాక్టర్ వినయ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి : బిజెపి డిమాండ్

**వలిగొండ, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ, కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని విద్యుత్ అధికారుల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు. ప్రస్తుతం పంటలు పొట్ట దశలో ఉన్న సమయంలో సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ కోతలను నివారించి, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ, రాములు, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల పెద్దమచ్చగిరి, ఆనందు, పద్మారెడ్డి, అనిల్, మండల పదాధికారులు రంజిత్ రెడ్డి, నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, వెంకటేశం, యువ మోర్చా మండల అధ్యక్షుడు మైసొల్ల చిన్నమచ్చగిరి, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు జంగయ్య, మురళి, రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయో గ్యాస్ కంపెనీకి భూమిపూజ

**వలిగొండ, అక్టోబర్ 16( జనంసాక్షి)**

మండల పరిధిలోని నర్సాపురంలో అతిరద్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో నెలకొల్పబడిన మత్స్యగిరి బయోగ్యాస్ కంపెనీకి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ బయోగ్యాస్ కంపెనీని గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పబడడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని,దీని ద్వారా ఎంతో మంది రైతులకు లబ్ది చేకూరడంతో పాటు గ్రామీణ యువతకు పట్టణాలకు వెళ్లకుండా ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు.ఈ బయోగ్యాస్ కంపెనీలు తెలంగాణలో 25 ఆంధ్రాలో 25 నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టామని మొట్టమొదటి బయోగ్యాస్ కంపెనీ మత్స్యాద్రి పుణ్యక్షేత్ర పరిధిలో ప్రారంభించడం శుభ సూచకమని అన్నారు.ఈ కార్యక్రమంలో భూమి యజమాని పిసరి వెంకటరెడ్డి, నర్సాపురం సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య,సామ సరస్వతి రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# “తురక కాశ సంక్షేమ సంఘానికి నూతన సారథులు”

○గుర్రంపోడు మండల అధ్యక్షుడిగా షేక్ లతీఫ్..

○కాచారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎండీ షబ్బీర్



**గుర్రంపోడు: అక్టోబర్ 16 (జనంసాక్షి)**

తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా నూతన నియామకాలు చేపట్టారు. గుర్రంపోడు మండల అధ్యక్షుడిగా షేక్ లతీఫ్, కాచారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎండీ షబ్బీర్ నియమితులయ్యారు,కాచారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం నూతనంగా నియమితులైన ఇరువురికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ, తురక కాశ సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నాయకులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సామాజిక వర్గంలో ఐక్యతను పెంపొందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని కోరారు. మండల, గ్రామ స్థాయిల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ సంఘం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నూతనంగా నియమితులైన షేక్ లతీఫ్, ఎండీ షబ్బీర్ మాటాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి, తురక కాశ సామాజిక వర్గ సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ లతీఫ్, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ లతీఫ్ పాషా, సంఘం నాయకులు ఎండీ ఖాసీం వలి, ఎండీ అహ్మద్, షేక్ మహిముద్ తదితరులు పాల్గొన్నారు.

# అనుముల మండల ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో సముచిత స్థానం

**హాలియా అక్టోబర్ 16 జనంసాక్షి**







నల్లగొండలో జరిగిన పీఆర్‌టీయూ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశంలో అనుముల మండలానికి చెందిన ఉపాధ్యాయులు రాష్ట్ర కమిటీలో వివిధ ప్రతిష్ఠాత్మక పదవులకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనుముల మండల పీఆర్‌టీయూ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఏ., జడ్.పి.హెచ్.ఎస్. పులిమామిడి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు లుగా; ముడుసు ప్రకాష్, జి.హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్. చల్మారెడ్డిగూడెం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా; ఎ. శైలజ, జి.హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్. పులిమామిడి రాష్ట్ర కార్యదర్శిగా; సలికంటి సైదులు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు, పి.ఎం.శ్రీ జడ్.పి.హెచ్.ఎస్. హాలియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా; పెనుగొండ సుబ్బారావు, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం., ఎం.పి.పి.ఎస్. అనుముల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో అనుముల మండల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించినందుకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు బిక్షం గౌడ్‌కు, జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల జాన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనుముల మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు మంచికంటి మధు, ప్రధాన కార్యదర్శి వి. నోవా ఈ సందర్భంగా





మాట్లాడుతూ, మండల ఉపాధ్యాయుల సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలో బాధ్యతలు అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంఘ భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన, నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలు ప్రధాన అంశాలుగా చర్చించారు. అనుముల మండల పీఆర్‌టీయూ నాయకత్వం కొత్త బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తామని ప్రకటించింది



## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి) :**
అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ సమ్మెట అశ్విని పిలుపునిచ్చారు. శుక్రవారం అర్వపల్లితో పాటు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ?ఈ సందర్భంగా పలు కేంద్రాలను అధికారులు సందర్శించి దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ, అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు నవనీత, సునంద తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**జాజిరెడ్డిగూడెం మండల (జనంసాక్షి) :** దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ అన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అర్వపల్లిలో శుక్రవారం ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణ మందు మలాథిన్ ను వీధులలో పిచికారి చేయించారు. మురుగు నీరు నిలువ ఉన్న గుంతలతో పాటు మురుగు నీటి కాలువల్లో కూడా థిమోపాస్ మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, పంచాయ కార్యదర్శి నవీన్ రెడ్డి , వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరామర్శ

**నూతనకల్ ,అక్టోబర్ 16 ( జనంసాక్షి)**
బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిషోర్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశపంగు మధు తండ్రి గురువయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు, ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటాదని ధైర్యం చెప్పారు అనంతరం ఎర్రపహాడ్ మాజీ ఎంపీటీసీ గాడుదుల అవిలయ్య యాదవ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా ఆయనను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ఉంటూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కారానికి నిరంతర పోరాటం చేయాలన్నారు.ఈనాటి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,జిల్లా బిఆర్ఎస్ నాయకుడు గాజుల తిరుమల్ రావు ప్రధాన కార్యదర్శి సాయిగౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న,సర్పంచులు గాడుదుల లింగరాజు యాదవ్,సరిత కృష్ణ యాదవ్,మహేశ్వరం మల్లిఖార్జున్, లావణ్య మధుసూదన్ రెడ్డి,కోటేష్ నాయ, కాస నరేందర్ యాదవ్, మాదాసు చిన్న వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు చూడి లింగారెడ్డి, మున్నా లింగయ్య యాదవ్, జక్కి పరమేష్, రేసు వెంకటేశ్వర్లు,సాగర్ మహేష్ విజయ్ బుచ్చయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.





# భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే

### సూర్యాపేటలో ఎస్వీ బ్యాటరీస్ అండ్ టెక్నాలజీస్ ప్రారంభం

**సూర్యాపేట (జనంసాక్షి) :**
భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అని మున్సిపల్ కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో మెట్రో హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ బ్యాటరీస్ అండ్ టెక్నాలజీస్ ఎలక్ట్రికల్ బైక్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణకు, ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ ఖర్చు తక్కువగా ఉండటంతో వాహనదారులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు.వాహనదారులకు నాణ్యమైన సేవలను అందించి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకులు భూపాల్ మాట్లాడుతూ ఎస్వీ బ్యాటరీస్ అండ్ టెక్నాలజీస్ ఎలక్ట్రికల్ బైక్స్ పర్యావరణ హితమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో సామాన్యులకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.బ్యాటరీస్, ఇన్వెర్టర్స్, స్పేర్ లభిస్తాయని అన్నారు.అన్ని కంపెనీల ఎలక్ట్రిక్ బైక్ లకు సర్వీస్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ వినయ్, కృష్ణ గౌడ్, ఉర్లుగొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు గొల్లపూడి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

**○గ్రామ దేవతల ఆలయాల్లో కుమ్మర్లను పూజారులుగా నియమించాలి**

**○అర్వపల్లిలో కుమ్మర సంఘం మండల సర్వసభ్య సమావేశం**



**అర్వపల్లి (జనంసాక్షి):**
కుమ్మరుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.300 కోట్ల బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ దేవతల ఆలయాల్లో కుమ్మర్లను పూజారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.అర్వపల్లిలో శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జి కోటమర్తి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కుమ్మర సంఘం మండల సర్వసభ్య సమావేశానికి వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుమ్మరుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వారి సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు.మండల నూతన కమిటీ ఎన్నికసమావేశంలో కుమ్మర సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోటమర్తి వెంకన్న, గౌరవాధ్యక్షులుగా మారపాక రాములు, కోటమర్తి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా చిగుర్ల వెంకన్న, కె. వెంకన్న ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కందుకూరి యాకస్వామి, సహాయ కార్యదర్శులుగా గంగధరి మధుసూదన్, ఎన్. అబ్బయ్య, ప్రచార కార్యదర్శిగా పి. నరేష్, కోశాధికారిగా ఎన్. శ్రీరాములు ఎన్నికయ్యారు. వీరితోపాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కోటమర్తి శ్రీనివాస్, జిల్లా కో-కన్వీనర్లు ఎం. ఎల్లయ్య, కె. మధుసూదన్, లింగయ్య, నాగయ్య, ప్రభాకర్, మేనక వెంకన్న, నవీన్‌తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాచలం ట్రాఫిక్ ఎస్సైగా పదాల కేశవ్ బాధ్యతల స్వీకరణ

**భద్రాచలం అక్టోబర్ 16 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణ నూతన ట్రాఫిక్ ఎస్సైగా పదాల కేశవ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలోనూ భద్రాచలం ట్రాఫిక్ విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన తిరిగి అదే విభాగానికి రావడంతో స్థానికులకు సుపరిచితుడిగా నిలిచారు. పట్టణంలో నిత్యం పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆశిస్తున్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా గుజ్జ

**తుంగతుర్తి అక్టోబర్ 16 (జనం సాక్షి)**



తుంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న గుజ్జ భాస్కర్ పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, నల్లగొండలో ఈనెల 15 ,16వ తేదీలలో జరిగిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ఆరవ కౌన్సిల్ సమావేశాలలో వీరిని రాష్ట్ర పీఆర్టీ టీఎస్ అసోసియేట్ అధ్యక్షుడిగా ఐదవ సారి ఎన్నుకొన్నారు , వీరు పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘంలో చేరినప్పటి నుండి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతూ పిఆర్టియు సంఘం అభివృద్ధికి కృషి చేశారు, పి ఆర్ టి యు టి ఎస్ సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం తన వంతు కృషి చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి కి పిఆర్టియు టిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ధన్యవాదాలు తెలిపారు, ఈయన ఎన్నిక పట్ల తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు పోతరాజు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సంతోష్ తదితరులు హర్ష వ్యక్తం చేశారు.

## పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జానకి రాములు

**ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (జనం సాక్షి):**



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పిండిగా జానకి రాములు పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్గొండలో నిర్వహించిన పీఆర్టీయూ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జానకి రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 31న జల్సఏ సిరతున్ నబీ సభ



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
ఈద్గా కమిటీ, మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, జమియాత్ ఉలేమా ఏ హింద్ దేవరకొండ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 31న శనివారం నాడు దేవరకొండ పట్టణం లోని స్థానిక ఆఖ్సా మస్జిద్ చిన్నదర్గాలో 36వ జల్స సీరతున్ నబీ సభ నిర్వహిస్తున్నట్లు ఈద్గా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీమోద్దీన్, యండి ఇలియాస్ పటేల్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ సీరతున్ నబీ జల్సాలో పలు జంటలకు సామూహిక వివాహాలు జరుగుతాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 3 వేల మంది జల్సాలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక మత పెద్దలు, గౌరవ నీయులు ఆరిఫ్ బిల్ల హాజ్రత్ మౌలానా షా జమాలుర్ రెహమాన్ సాహెబ్ విచ్చేస్తున్నారని ప్రత్యేక ఆహ్వానితులుగా హాజ్రత్ మౌలనా సయ్యద్ షా ఎహెసానుద్దీన్ సాహెబ్ ఖాస్మి, గౌరవ అతిథులుగా హాజ్రత్ ముఫ్తి అబుబక్కర్ జబెర్ ఖాస్మి సాహెబ్, హాజ్రత్ ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ సహాబ్ ఖాస్మి దామత్ బరకాతహుమ్ లు విచ్చేస్తున్నారని తెలిపారు. సిరతున్ నబీ సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఈ యొక్క జల్సాకు సహకరిస్తూ చేయూతనందిస్తున్న ప్రతి ఒక్కరికి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎండి ఖదీర్ సాలార్, ఎండి షబ్బీర్, సభ్యులు యండి ఖుద్రతుల్లా, ఎండి సలీం ఎండి ఖాజమైనుద్దీన్, సయ్యద్ దస్తగీర్, జమీన్ అలీ, ఎండి ముజీబ్, ఎస్.కె బురాన్, ఎండి షకిల్, ఇల్యాస్ బాబా, సయ్యద్ అజీజ్, మహ్మద్ అఫ్రోజ్, జాఫర్ ఖాన్, ఎండి ఖలేఖ్, ఎండి ఖైసర్, మంజూర్, షఫీ ఉల్లా, ఎస్.కె అజ్మత్, జాకీర్, ఇస్మాయిల్, ఖాజా భారీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువు నింపే వరకు రైతులతో కలిసి పోరాటం

❑మారెళ్లపాడు ప్రాజెక్టు నీటి విడుదలపై సీపీఎం ఆందోళన..

❑ రైతులకు ఇబ్బందులు లేవంటున్న ఇరిగేషన్ అధికారులు..

**అశ్వాపురం అక్టోబర్ 16 (జనంసాక్షి):** రామచంద్రపురంలో శుక్రవారం బద్దం శంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. వివిధ గ్రామాల్లో మృతి చెందిన పార్టీ నాయకులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మారెళ్ల పాడు ప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు నీటి సరఫరా నత్తనడకన సాగుతోందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే చెరువు ఎప్పుడు నిండుతుందని ప్రశ్నించారు. తుమ్మలచెరువు పూర్తిస్థాయిలో నిండే వరకు రైతులను సమీకరించి పోరాటం చేస్తామని, అధికారులపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. రైట్ కెనాల్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.



**రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నాం:**

తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు మారెళ్లపాడు ప్రాజెక్టు ద్వారా నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తున్నామని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు తెలిపారు. రైతులు మూడు కాలువల ద్వారా పంటలకు నీటిని వినియోగించుకుంటూ దిగువకు విడుదల చేస్తున్నందున చెరువు పూర్తిస్థాయిలో నింపడం సాధ్యపడటం లేదని వివరించారు. ప్రస్తుతం రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సాగునీరు అందించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని దానికి అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. రైట్ కెనాల్ పనులు కూడా ప్రభుత్వ అనుమతుల మేరకు ప్రారంభిస్తామని తెలిపారు.సమావేశంలో సీపీఎం నాయకులు గద్దల శ్రీనివాస్, పాయం నర్సింహారావు, పినికేశి సుధాకర్‌రెడ్డి, దండి రాములు, పగడాల అశోక్‌రెడ్డి, బద్దం శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సారథి నగర్‌లో ఘనంగా మహా అన్నదానం

**శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 2,000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ..**

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ**

**ఖమ్మం , అక్టోబర్ 16 (జనంసాక్షి)** ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ సారథి నగర్‌లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ కార్యక్రమాన్ని ప్రారంభించగా, సుమారు 2,000 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు కమిటీ సభ్యులుగా ఉంటూ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన దాతలు చొప్పరపు ఫణీంద్ర, ఝాన్సీ రాణిలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పూజారి రాజు, అంబటి రామకృష్ణ, దగ్గు ఆనంద్, మల్యాల లక్ష్మణ్, హనుమాన్ సింగ్, మన్నే నరేష్, వంగల రోహిత్, బైరి లక్ష్మి, దగ్గు జయమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల వెలుగురేఖ.. కామ్రేడ్ ఎర్ర రవి!

● విద్యార్థుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం..

● ఎర్ర రవి ఆశయాలను కొనసాగించాలి..

● ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివ..



**చింతపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి)** విద్యార్థుల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు కామ్రేడ్ ఎర్ర రవి అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ శివ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఎర్ర రవి 12వ వర్ధంతిని పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కామ్రేడ్ శివ మాట్లాడుతూ.. చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం విద్యార్థులను ఐక్యం చేసి పోరాటం నిర్వహించి విజయం సాధించిన ఘనత ఎర్ర రవికి దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని కేసులను సైతం ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. సమసమాజ స్థాపన, శాస్త్రీయ విద్యా విధానం, పాఠశాలలు, హాస్టళ్ల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం పోరాడారని తెలిపారు. రైతులు, కార్మికుల సమస్యలపైనా అనేక ఉద్యమాలు చేపట్టారని పేర్కొన్నారు.ఎర్ర రవి మరణం విద్యార్థి లోకానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్, మండల నాయకులు ముజఫర్, రిజ్వాన్, శివ, అరవింద్, ఏఐటీయూసీ నాయకులు హరికృష్ణ, వెంకటయ్య, యాదయ్య, వి. వెంకటయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు....

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలి

**ఎమ్మెల్యే మందుల సామేల్**




**తుంగతుర్తి, అక్టోబర్ 16 (జనంసాక్షి)** నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారు ఎవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు, పేదల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,నాయకులు మారగాని వెంకటయ్య, తిరుమల ప్రగడ కిషన్ రావు, పోలెపాక రామచంద్రు, దాసరి శ్రీను కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, పొన్నాల సృజన్ కుమార్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,యువజన నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# గురువే సన్మానించిన వేళ

● పరమానంద భరితుడైన శిష్యుడు

● ఉద్వేగ భరితంగా గురువుకు పాదాభివందనాలు

● ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురు శిష్యులు

● నేనెంతో అదృష్టవంతుడిని సన్మాన గ్రహీత: కట్టెకోల



**ఖమ్మం, అక్టోబర్ 16, (జనంసాక్షి) :** స్థానిక ఎస్ఆర్అండ్ బిజిఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం 2వ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 70 ఏళ్ల క్రితం స్థాపించిన ఈ కళాశాల నుండి ప్రతి ఏటా వేలాదిమంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పుచ్చుకొని దేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు ఇతర దేశాలలో ఉద్యోగాలు పొంది తమ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. మరి కొంతమంది విద్యార్థులు రాజకీయ రంగంలోనూ విప్లవోద్యమాలలో భాగస్వామ్యం అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు అధ్యక్షతన నిర్వహించిన పూర్వ విద్యార్థుల ద్వితీయ మహా సమ్మేళనంలో అనేక రంగాలలో ప్రతిభ కనపరిచిన పూర్వ విద్యార్థులను ఆ సంఘం సన్మానించింది. జర్నలిస్ట్ వృత్తిలో అత్యంత ప్రతిభ కనబరిచిన సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ కవి కట్టెకోల చిన నరసయ్యను సమ్మేళనం సభలో కార్యవర్గం సత్కరించింది. ఈ కార్యక్రమానికి హాజరైన నరసయ్య గురువు శేషయ్య సారు నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1970 సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. అప్పట్లో కట్టెకోల చిన నరసయ్య ఆ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నారు. శేషయ్య సార్ కు నరసయ్య ప్రియ శిష్యుడు. అయితే శేషయ్య సారు నరసయ్య ఇరువురు ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో చదివిన విద్యార్థులు.




ఈ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన శేషయ్య సార్ స్వయంగా నరసయ్యకు శాలువా కప్పి మెమెంటో అందజేసి సత్కరించటంతో నరసయ్య ఆనందంతో ఉద్వేగ భరితుడై సారుకు పాదాభివందనం చేశారు. గురు శిష్యులు ఒకే కళాశాలలో చదివిన వారై ఒకే వేదికపై కలుసుకోవడం పైగా గురువు శిష్యుడికి సన్మానం చేయడంతో పలువురు వారిని అభినందించారు.

**నేనెంతో అదృష్టవంతుడిని**

స్వయంగా తన గురువే తనకు సన్మానం చేయడం తో ఆ శిష్యుడు ఆనందం అంతా ఇంత కాదు. ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో ఆ కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్యను తన చిన్ననాటి గురువైన శేషయ్య సారు వేదికపై వచ్చి సన్మానించడంతో నరసయ్య ఆనందంలో మునిగిపోయాడు. స్వయంగా తన గురువే తనకు సన్మానం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని నేనెంతో భాగ్యవంతుడనని ఈ సందర్భంగా సన్మాన గ్రహీత విలేకరులకు తెలిపారు.

## ధాన్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

### భక్తులతో సందడిగా మారిన భద్రాద్రి రామాలయం

**భద్రాచలం అక్టోబర్ 16 (జనంసాక్షి)**



భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధాన్యలక్ష్మి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి దివ్య అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకోగా, భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

## విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతనకు జ్ఞాన సరస్వతి విగ్రహం దోహదం

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా గవర్నర్ పర్యటన



**భద్రాచలం అక్టోబర్ 16 (జనంసాక్షి)**

అంతర్జాతీయ వాసవి క్లబ్ జిల్లా బి 106, ఏ రీజియన్ పరిధిలోని వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ పర్యటన ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్, జ్యోతి దంపతుల కుమార్తె ఆద్యశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాచలంలోని ప్రాంతీయ విద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. భద్రాచలంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ చేపడుతున్న సేవలను అభినందించారు. విద్యాలయ ప్రాంగణంలో జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందడంతో పాటు చదువుపై ఆసక్తి, సత్ప్రవర్తనకు ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి (అడ్మినిస్ట్రేషన్) చింతల వినోద్ కుమార్, రీజియన్ చైర్మన్‌తో పాటు వాసవి క్లబ్ సభ్యులు, పాఠశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత :ముద్దసాని కిరణ్ రెడ్డి

**వలిగొండ, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జీడిగే మనమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడిగే బుచ్చయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీమనబోయిన బిక్షపతి, వార్డు సభ్యులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి మొబైల్ ఫోన్ అప్పగింత

### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ గుర్తింపు

**టేకులపల్లి,అక్టోబర్ 16 (జనంసాక్షి):**



ఆరు నెలల క్రితం మహిళ పోగొట్టుకున్న మొబైల్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ గుర్తించి బాధితురాలికి మొబైల్ అందించినట్లు టేకులపల్లి ఎస్సై తిరుపతి తెలిపారు. మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన కొట్టే జ్యోతి ఆరు నెలల క్రితం టేకులపల్లి సంతలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు గుర్తించి తిరిగి ఆమెకు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను ట్రేస్ చేసి గురువారం అందజేసినట్లు టేకులపల్లి ఎస్ఐ తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అందించడంతో బాధితురాలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.

## 2015 కేసులో నిందితుడికి జైలు - కోర్టుకు హాజరు కాకపోవడంతో అరెస్ట్ వారెంట్

**మేళ్లచెరువు జనంసాక్షి**

2015 సంవత్సరంలో మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన నేరంలో నిందితుడు పిల్లుట్ల బ్రహ్మం, తండ్రి నాగేశ్వరరావు, గ్రామం మేళ్లచెరువుకు చెందిన వ్యక్తి గౌరవ న్యాయస్థానం ముందు విచారణకు హాజరు కాకపోవడంతో న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.దానిని అనుసరించి నిందితుడిని పోలీసులు పట్టుబడి చేసి ఈరోజు న్యాయస్థానం ముందు హాజరు పరచగా, న్యాయమూర్తి నిందితుడిని జైలుకు పంపించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.గతంలో నమోదు కాబడి విచారణలో ఉన్న కేసుల్లోని నిందితులు ప్రతి ఒక్కరూ న్యాయమూర్తి ఉత్తర్వుల ప్రకారం సకాలంలో గౌరవ న్యాయస్థానం ముందు తప్పక హాజరు కావాలని ఎస్ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు.

## గంగ దేవమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**కనగల్, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

మండలంలోని పగిడిమర్రి గ్రామంలో గంగ దేవమ్మ ఆలయ నిర్మాణానికి యాదవ సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా పడాలని, పంటలపై చీడపీడ వ్యాధులు సోకకుండా చూడాలని, గ్రామాన్ని సుభిక్షంగా కాపాడాలని అమ్మవారిని కోరుకుంటూ ఈ ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి, కనగల్ పిఎసిఎస్ వయసు చైర్మన్ మల్లేష్ యాదవ్, యాదవ కుల పెద్దలు ఆవుల బజార్ యాదవ్, జక్కలి నవీన్ యాదవ్ , గ్రామయాదవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 ఆఖరు గడువు

### టేకులపల్లి తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం

**టేకులపల్లి, నవంబర్ 16(జనంసాక్షి):**

వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగు తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టేకులపల్లి తహశీల్దార్ లంకపల్లి వీరభద్రం పిలుపునిచ్చారు. 2023 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రు లతో పాటు, గత ఎమ్మెల్సీ ఓటర్ జాబితాలో పేరున్న వారు సైతం నిబంధనల ప్రకారం తప్పని సరిగా కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో అర్హులందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఓటరు నమోదు కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానాల ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించబడింది. నవంబర్ 6వ తేదీని దరఖాస్తులకు చివరి తేదీగా నిర్ణయించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు దరఖాస్తుతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేసి సమర్పించాలి. అలాగే, ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు తమఅక్నాలెడ్జిమెంట్ కాపీతో పాటు డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్ గెజిటెడ్ సంతకాలు చేసిన ప్రతులను తహాశీల్దార్ కార్యాలయంలో



తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. పట్టభద్రులంతా ఈ సూచనలను గమనించి, గడువులోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

## ప్రమాదంలో గాయపడిన బాలుడికి రూ.45 వేల ఆర్థిక సాయం

### మానవత్వం చాటిన స్నేహితులు

**టేకులపల్లి, అక్టోబర్ 16(జనంసాక్షి):**

టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకట్యతండాలో ఇటీవల జరిగిన ఓ మహిళ అంతిమయాత్రలో బాణాసంచా పేలుడు ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన ఆంగోతు ధ్రువన్‌కు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2002?2003 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.45 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాదంలో నలుగురు గాయపడగా, వారిలో ధ్రువన్ తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న వజ్రాల వంశీ కృష్ణ, ఇస్లావత్ రవి, కానుగుల నరేష్ స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకుని తమ స్నేహితులు, పరిచయస్తులు, పూర్వ విద్యార్థులకు సమాచారం అందించి ఆర్థిక సహాయం సేకరించారు.ఈ క్రమంలో రెండు రోజుల పాటు సేకరించిన మొత్తం రూ.45 వేలు ను ఫోన్‌పే ద్వారా బాధితుడు ధ్రువన్ తల్లి ఆంగోతు గీతకు ఏర్పాటు చేశారు. ఈ సహాయ కార్యక్రమంలో 2002?2003 పదో తరగతి బ్యాచ్ మిత్రులతో పాటు పలువురు స్నేహితులు స్వచ్ఛం దంగా భాగస్వాములయ్యారు.

**ధ్రువన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష:**

ప్రమాదంతో కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన మిత్రబృందం సేవాభావాన్ని పలువురు అభినందిస్తున్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని వారు చాటిచెప్పారు. బాలుడు ధ్రువన్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ని పట్టుకున్న అశ్వరావుపేట పోలీసులు

**అశ్వరావుపేట అక్టోబర్16,(జనంసాక్షి):**




అశ్వారావుపేట మండలం పెద్దవాగు కాలువ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అశ్వారావుపేట పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వడం, రవాణా పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్ఐ దేవ్ సింగ్ తెలిపారు.

ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేశారు.

# ఘనంగా యస్ఆర్&బిజీ యన్ఆర్ కళాశాల అపూర్వ సమ్మేళనం

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16 ( జనంసాక్షి)** జ్ఞానమే సమాజాన్ని సరైన మార్గంలో నడిపించే ఇంధనం అని, అనుభవం పాఠాలే విలువైన సంపద అని వివిధ రంగాల్లో ప్రవీణులైన యస్ఆర్ఢబిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు , మేదావులు ఉద్ఘాటించారు. శు క్రవారం యస్ఆర్ ఢబిజీయన్ఆర్ కళాశాల ఆడిటోరియంలోపూర్వ విద్యార్థుల సంఘం అద్వర్యంలో ఆ సంఘం అధ్యక్షుడు కవి, సీనియర్ జర్నలిస్టు నల్లమోతు తిరుమలరావు (ఎన్.తిర్మల్ ) అద్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి సంఘం పూర్వ అద్యక్షులు, మధిరమాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల ఏర్పాటులో ఆనాటి రాజకీయ ప్రముఖులు చేసిన కృషిని ప్రశంసించారు.తనకు కళాశాల వాతావరణమే రాజకీయ పాఠాలు నేర్పింది, ఎదగడానికి తోడ్పడింది అన్నారు. బహుళజాతి బయోటిక్ పరిశోధన సంస్థ సిఇఒ ప్రముఖ శాస్త్రవేత్త నేదునూరి నర్సింహారావు మాట్లాడుతూ శాస్త్ర జ్ఞానం సామాన్యుడికి ఉపయోగం పడినప్పుడే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కళాశాల ఇచ్చిన స్ఫూర్తి నన్ను శాస్త్రవేత్తగా నిలబెట్టింది అన్నారు. తొలిదశ తెలంగాణా ఉద్యమ కారుడు ముజఫరుద్దీన్ మాట్లిడుతూ తొలిదశ తెలంగాణా ఉద్యమంలో జైళ్ళకెళ్ళి అనేక త్యాగాలు చేసినా మాలాంటి అసలు సిసలైన ఉద్యమకారులను సమాజం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ కార్టూనిస్ట్ వేణుగోపాల్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న తనకు ఒక హోదా కల్పించిన కళాశాల తల్లి లాంటిదని అన్నారు. రిటైర్డ్ జడ్జి మదార్ మాట్లాడుతూ ఈ కళాశాల పేద కుటుంబాలకు జ్ఞాన ప్రదాయినిగా నిలిచిందని అన్నారు. రిటైర్డ్ ఎడిషనల్ యస్పి కె.సీతారాములు మాట్లాడుతూ సామాజిక స్ఫూర్తి రగిలించడంలో కళాశాల అగ్రభాగాన ఉందని అన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రబాకర రావు మాట్లాడుతూ కళాశాల ఉద్యమాలు చరిత్రను వివరించారు. ప్రముఖ రచయిత జీవన్ మాట్లాడుతూ ఈకళాశాల 1970 దశకంలో రెండు ఉద్యమా లకు నేతృత్వంవహించిందని అన్నారు. విలువలు, విప్లవాలు అద్దం పట్టిన విద్యార్థి ఉద్యమాలు స్ఫూర్తి దాయకం అన్నారు. సన్మాన గ్రహీతలు అడ్వకేట్ జహీర్ ఆలీ, విద్యావేత్తలు శివ రామయ్య, సి.బాబూరావు, కళాకారులు యం.పుల్లయ్య, పమ్మిరవి, ప్రముఖ కవి మువ్వా.శ్రీనివాసరావు, అడ్వకేట్ వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, నాళ్ళ బానూచందర్ క్రీడా కారులు పిల్లి రాజు,కార్మిక నేత ఆవులు నాగేశ్వర రావు, జర్నలిస్టు ప్రముఖు లు కట్టెకోల చిన నరసయ్య, యస్టీవి జర్నలిస్టు భూపాల్, కెరటం ఛానల్ వనం నాగయ్య, దగ్గుల మాధవరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కుంచకర్ర నగేష్, డాక్టర్ బాబ్జాన్ తదితరులు ప్రసంగించారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల మృతి చెందిన కళాశాల పూర్వ విద్యార్థులైన కుతుంబాక బస్వ నారాయణ, బాణోత్ మదన్ లాల్, రాయల చంద్రశేఖర్, శ్రీనివాసరావు, చావాశ్రీహరి, చల్లా శంకర్, ఇల్లూరు సైదులు, సింహాచార్య, లెక్చరర్ బివి రామారావు మృతికి సభ రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.సంతాప సందేశం సయ్యద్ ఇస్మాయిల్ చదివి వినిపించారు. సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్, యస్ మణిభూషణాచారి, వూడుగు వెంకటేశ్వర్లు, గోపి శెట్టి వెంకటేశ్వరరావు, ఆలేటి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. సమావేశం లో పమ్మిరవి , రామలక్ష్మణ్ ఆటాపాటా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4గంటలవరకు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించబడింది. సుమారు 500 మంది కళాశాల పూర్వ విద్యార్థులు ఈకార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.







# యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలి

### రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారి ఉమా నాగేష్

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 16(జనంసాక్షి):** యాసంగి సీజన్లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి జె. ఉమా నాగేష్ రైతులకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నీటి లభ్యత, నేల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకొని పెసర, మినుము, నువ్వులు, కుసుమ వంటి తక్కువ నీటి వినియోగం కలిగిన పంటలతో పాటు స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు వనరులను సమర్థంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సమీపంలోని మీ-సేవ కేంద్రాన్ని లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. శ్రీకావ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం లో ఘనంగా చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు

### తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్..

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

తిరుమలాయపాలెం అక్టోబర్ 16 (జనం సాక్షి)
పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు శు క్రవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆత్మీయుడైన చావా శివరామకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహించి రోగులకు ఆప్యాయతను పంచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, షేక్ షకీల్ పాషా కోక్కిరేణి సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ బత్తుల రవికుమార్ ముద్దుల మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు నల్లమల్ల ప్రతాప్ జడల నగేష్ గౌడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం రాజశేఖర్ మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ జాల కిరణ్ జడల రమేష్ గౌడ్ పోలేపొంగు నరసింహారావు పత్తి నాగేశ్వరరావు చుంచు కోటయ్య షేక్ మదర్ డీలర్ పిడియాల నవీన్ చామకూరి శ్రీనివాస్ చావగాని ఉపేందర్ గుడిపూడి వీరభద్రం మొక్కపాటి నాగేశ్వరరావు పుసులూరి సురేష్ కార్యకర్తలు, చావా శివరామకృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

**చిట్యాల, అక్టోబర్ 16 (జనం సాక్షి):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గ్రామ ప్రజల సమక్షంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, ఉపసర్పంచ్ రాజు, పాలకవర్గ సభ్యులు కలిసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మొత్తం రూ.32 లక్షల వ్యయంతో నిర్మించారు. ఇందులో ప్రభుత్వ నిధులు, సొంత నిధుల తో సమకూర్చి భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో గ్రామ పరిపాలన మరింత సులభతరం కానుంది. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించడంతోపాటు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# స్థిరత్వం, కార్బన్ ఉద్గారాల నియంత్రణపై ఐటీసీ పేపర్ డివిజన్ అధికారుల పరిశీలన

### ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి ఇంటికి వచ్చిన ఉన్నతాధికారులు



**బూర్గంపహాడ్ అక్టోబర్ 16 (జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణ, స్థిరత్వం, కార్బన్ ఉద్గారాల నియంత్రణకు సంబంధించిన అంశాలపై అవగాహనతో పాటు అవసరమైన సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు ఐటీసీ పేపర్ డివిజన్ ఉన్నతాధికారులు బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజార గ్రామానికి వచ్చారు. ప్లాంటేషన్ అండ్ రా మెటీరియల్ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ చంద్రన్, ప్లాంటేషన్ విభాగం జనరల్ మేనేజర్ ఉషారాణి లు వారి బృందంతో గురువారం గాదె నర్సిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో వివిధ అంశాలపై చర్చించారు. ప్లాంటేషన్ అభివృద్ధి, ముడిసరుకు లభ్యత, పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు అధికారులు ఆసక్తి చూపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా చేపట్టే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ పర్యటన ప్రాధాన్యంగా నిలిపింది.

# బయో గ్యాస్ కంపెనీకి భూమిపూజ

**వలిగొండ, అక్టోబర్ 15( జనం సాక్షి)**
:మండల పరిధిలోని నర్సాపురంలో అతిరద్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో నెలకొల్పబడిన మత్స్యగిరి బయోగ్యాస్ కంపెనీకి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ బాలకృష్ణ మాట్లాడుతూ బయోగ్యాస్ కంపెనీని గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పబడడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని,దీని ద్వారా ఎంతో మంది రైతులకు లబ్ది చేకూరడంతో పాటు గ్రామీణ యువతకు పట్టణాలకు వెళ్లకుండా ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు.ఈ బయోగ్యాస్ కంపెనీలు తెలంగాణలో 25 ఆంధ్రాలో 25 నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టామని మొట్టమొదటి బయోగ్యాస్ కంపెనీ మత్స్యాద్రి



పుణ్యక్షేత్ర పరిధిలో ప్రారంభించడం శుభ సూచకమని అన్నారు.ఈ కార్యక్రమంలో భూమి యజమాని పిసరి వెంకటరెడ్డి, నర్సాపురం సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్య,సామ సరస్వతి రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు





## దుర్గాదేవి సన్నిధిలో సరస్వతీ పూజ, కుంకుమార్చన

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు.. ప్రతిరోజూ విశేష పూజలు

**చంద్రుగొండ, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చంద్రుగొండ మండల కేంద్రంలోని టెంపుల్ బజార్ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఒకవైపు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు సందడి చేస్తుండగా, మరోవైపు దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, విశేష కార్యక్రమాలను నిర్వహిస్తూ అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు. శుక్రవారం నిర్వహించిన సరస్వతీ పూజ, కుంకుమార్చన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు హాజరై భక్తిపారవశ్యంతో పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

**ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక పూజలు**
వేద పండితులు వివి ఆర్కే మూర్తి, పూజారులు వేణు ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవ రాత్రుల ప్రాధాన్యతను చాటిచెప్పేలా ప్రతిరోజూ అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పిస్తున్నారు. భక్తులు కుటుంబసభ్యులతో కలిసి ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.

**భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**
ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకొని పూజల్లో పాల్గొనేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. భక్తుల సహకారంతో ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నారు.
బతుకమ్మ సంబరాలు, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఒకేసారి కొనసాగుతుండటంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికత కలగలిసిన ఈ వేడుకలు స్థానిక ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపుతున్నాయి.



# ఖమ్మం జిల్లా మహిళా మోర్చాకు టాప్5 స్థానం

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16 (జనంసాక్షి)**
రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిర్వహించిన అంగన్ మిలన్ సేవా కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా మోర్చా విశేష ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని 38 జిల్లాల్లో ఖమ్మం జిల్లా మహిళా మోర్చా టాప్?5 స్థానంలో నిలిచింది.ఖమ్మం జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతి ఆధ్వర్యంలో జిల్లాలోని 271 అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయమ్మలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషకాహారం, అంగన్‌వాడీ కేంద్రాల సేవలపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమాల ద్వారా ఖమ్మం జిల్లా మహిళా మోర్చా రాష్ట్రస్థాయిలో టాప్?5లో నిలవడం పట్ల బీజేపీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి రూప్ కుమార్ చౌదరి,ఖమ్మం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంద సరస్వతి మాట్లాడుతూ, తనకు ఈ గౌరవాన్ని అందించిన బీజేపీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి రూప్ కుమార్ చౌదరికి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ విజయానికి సహకరించిన మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలందరికీ ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంతో నిర్వహిస్తూ, మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని మంద సరస్వతి పేర్కొన్నారు.



# రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి రూ.2.10 లక్షల విరాళం

### అమిత్ రెడ్డి సహకారంతో ఆలయానికి స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు

**చిట్యాల, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పాత శివనేని గూడెం రోడ్డులో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానానికి తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి రూ.2 లక్షల 10 వేల విరాళాన్ని అందించారు. దేవస్థానానికి స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మి సైదులు, కౌన్సిలర్ దేశపాక లత రాజేష్, యువసేన జిల్లా అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదులపురి కృష్ణ, జయరపు శివ, దాసరి వెంకన్న, మాజీ కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్, సిలువేరు మధు, బొక్క ముత్యం రెడ్డి, ఐలపురం ముత్యాలు, ఆరూరి భూపాల్, కుక్కల బిక్షం, నాగరాజు తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, మాలధారులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# జ్ఞాన జ్యోతులను వెలిగించే మాత శ్రీసరస్వతి దేవి

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో గల శ్రీదుర్గా మల్లేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రు ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మూల నక్షత్రం అమ్మవారి నక్షత్రం సందర్భంగా దుర్గామాత చదువుల తల్లి శ్రీసరస్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉప్పల దినేష్ యమున దంపతులు పాల్గొనగా ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు ఉప్పల గురునాథం, గుండా రమేష్, నూనె యుగంధర్, వీర్లపాటి వెంకటేశ్వర్లు, ఉప్పల సంతోష్, తల్లాడ వెంకటేశ్వర్లు దంపతులు పాల్గొని మాట్లాడుతూ మహాలక్ష్మి, మహా సరస్వతి, మహాకాళి త్రిశక్తి స్వరూపమైన దుర్గాదేవి తన అంశలోని నిజస్వరూపాన్ని సాక్షాత్కరింపజేయడమే ఈ అలంకార ప్రత్యేకత అని తెలిపారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి: డీఎస్పీ జి. రవి

**తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 16 (జనంసాక్షి):**
మిర్యాలగూడ డీఎస్పీ జి. రవి గురువారం తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించి, వాటిని వేగంగా దర్యాప్తు పూర్తి చేసి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని డీఎస్పీ సూచించారు. నేరాల నివారణతో పాటు నేరస్తులను త్వరగా గుర్తించేందుకు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు సంబంధించి ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ సిబ్బందితో డీఎస్పీ మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, అవసరమైన మార్గదర్శకాలు అందించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుదారుడిని మర్యాదగా, గౌరవంగా పలకరించి వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేలా సిబ్బంది వ్యవహరించాలని డీఎస్పీ జి. రవి ఆదేశించారు.ఈ ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ ,తిరుమలగిరి సాగర్ సబ్ ఇన్స్పెక్టర్ కె వీరశేఖర్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దకాపర్తి చెరువు నుంచి గొలుసుకట్టు కాల్వల పనులు ప్రారంభం



**చిట్యాల, అక్టోబర్ 16 (జనం సాక్షి):**
చిట్యాల మండలం పెద్దకాపర్తి పెద్ద చెరువు నుంచి ఆరెగూడెం గూనుగుంట, మర్రుగూడెం, చిన్నకాపర్తి వరకు నీరు చేరేలా కాల్వల పనులు ప్రారంభించినట్లు చిట్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం సహకారంతో ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, నీరు వృథా కాకుండా గొలుసుకట్టు కాల్వల ద్వారా చెరువులను నింపుకోవడానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కాల్వల పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సహకరిస్తున్న రైతులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముద్దసాని రమణారెడ్డి, పిశాటి మాధవరెడ్డి, రాస మల్ల జానయ్య, సత్తిరెడ్డి, గంట్ల పుల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# జిల్లా కలెక్టర్‌కు టి జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు రెండవ విడుదల విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంత వరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందు లకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ



సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు,జీవన్ రెడ్డి, రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు యలమందుల జగదీష్, కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుమూసిన కెమిస్ట్రీ వెంకన్న

**కోదాడ,(జనం సాక్షి)**



కోదాడ పట్టణంలో కెమిస్ట్రీ బోధకులుగా ప్రసిద్ధి చెందిన కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు శుక్రవారం కన్ను మూయడం బాధాకరమని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ఆయన ఇంటిపేరు మాదాల అన్న విషయం ఆనాటి సమాజానికి అంతగా తెలియదని కెమిస్ట్రీ వెంకటేశ్వర రావు గానే పిలవబడ్డారని గుర్తు చేశారు. హైదరాబాదులోని మాదాపూర్ ప్రైవేట్ హాస్పటల్ లో ఆయన పార్థివదేహానికిశుక్రవారం జూలూరు నివాళులర్పించారు.కెమిస్ట్రీ బోధకునిగా ఆయన వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని తెలిపారు. ఆనాటి కె.ఆర్.ఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థి సలహాదారుడిగా ఉండి ఆర్ట్స్ సైన్స్ కామర్స్ విభాగాల విద్యార్థులందరికీ చిర పరిచితుడిగా నిలిచిపోయారని ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, కె.ఆర్. ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ సి. పి. కె చౌదరి, సీనియర్ జర్నలిస్ట్ గంధం బంగారు, మొగలాయి కోట వాసి బుచ్చిరెడ్డి మొదలగువారున్నారు.




## పెనుబల్లి సిహెచ్ సి కి ప్రశంసా అవార్డు

**పెనుబల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

2026 ఏప్రిల్ లో జరిగిన కాయకల్ప్ కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం పెనుబల్లి( సి హెచ్ సి ) ప్రభుత్వ ఆసుపత్రికి ప్రశంసా అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఖమ్మం డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాకేష్ గౌడ్ పెనుబల్లి సూపరిటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వైద్య సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్లను పరిశీలించిన టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తు ప్రణాళికతో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఖమ్మం జిల్లా పరిధిలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం సర్కిల్ పరిధిలోని 132/33 కేవీ అరెంపుల, కూసుమంచి, 132 కేవీ అన్నారుగూడెం, 33 కేవీ ఏన్కూర్ సబ్‌స్టేషన్లను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, నిర్వహణ చర్యలు, విద్యుత్ సరఫరా స్థితిగతులను పరిశీలించారు. వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రాబోయే సీజన్‌లో . నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా రైతులు, వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని



సూచించారు. ఒక వేళ క్షేత్రస్థాయిలో ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయినా వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లను త్వరితగతిన మార్చాలని, రైతులకు అదనపు మోటార్ల వినియోగం వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకునేలా వినియోగదారు లకు సూచనలు చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులకు స్పష్టం చేశారు. సీఎండీ వెంట ఎస్ ఈ శ్రీనివాసాచారి , డి.ఈ ఖమ్మం రూరల్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు .

# అన్యాయం జరిగిన చోటే న్యాయం చేయండి

## జిల్లా కలెక్టర్కు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి వినతి పత్రం

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 16 ( జనం సాక్షి )**

వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇండ్లు కూల్చి వేయబడిన వారిలో పంచనామాలిస్టుల్లో పేర్కొనబడిన వారితో పాటుగా పంచనామాలో పేర్కొనబడని నిజ మైన బాధితులందరికీ ఇక్కడే ఇండ్ల స్థలాలను, ఇం దిరమ్మ ఇండ్లను ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్లో బాధితుల తరఫున కలెక్టర్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించి న గుమ్మడి నరసయ్య ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడారు. పేదల ఇండ్లు కూల్చి వేయబడి ఏడు నెలలు పూర్తి అయి 8 వ నెల జరుగుచున్నది. కానీ నేటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు! కావున ఆ విధంగా నష్టపోయిన కుటుంబాల వారంతా కూడా ఈ అనుచిత పరిస్థితు లపై తీవ్ర ఆందోళనలో, నిరాశ నిస్పృహలతో అసహా నంగా ఉన్నారు. ప్రస్తుతం అలాంటి వారంతా కిరాయి ఇండ్లల్లో ఉం టూ అదనపు భారాన్ని మోయవలసి వస్తున్నది. అందు వలన ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని కోరుతున్నాం ప్రభుత్వం ఈ



విషయంలో కాలయాపన ఇప్పటికే చేసిందని తక్షణమే బాధితులందరికీ న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే బాధితుల తరఫున అక్కడే భూమిని ఆక్రమించి ప్రజలకు ఇళ్ల స్థలాలు పంచుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ నాయకులు వరగాని కోటేశ్వరరావు కవిత వెంకటేశ్వరరావు వెలుగుమట్ల బాధితులు కళ్యాణి సతీష్ సుమలత పద్మ గంగమ్మ లక్ష్మీ జయమ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు దుగ్యాల మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**ఉమ్మడి జిల్లా ఎంపికల్లో ప్రతిభ చాటిన మెగావత్ వెంకటేశ్వర్లు..**

**అభినందించిన ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం**

**పి.ఏ.పల్లి,అక్టోబర్ 16 (జనంసాక్షి):**



నల్లగొండ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-19 ఉమ్మడి జిల్లా చెస్ ఎంపిక పోటీల్లో పి.ఏ.పల్లి మండలం దుగ్యాల మోడల్ స్కూల్ విద్యార్థి మెగావత్ వెంకటేశ్వర్లు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపల్ విజయభాస్కర్ వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో వెంకటేశ్వర్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థి విజయంపై పాఠశాల పీడీ తండారి మల్లేష్‌తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ వెంకటేశ్వర్లును అభినందించారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కొల్లు చెరువు నీటిని తోడితే కఠిన చర్యలు

## ❋ చేపపిల్లల సంరక్షణకు సహకరించాలి..

## ❋మత్స్యకార సొసైటీ హెచ్చరిక..

బూర్గంపహాడ్ అక్టోబర్ 16 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని కొల్లు చెరువు నీటిని పంట పొలాలకు మళ్లించేందుకు ఇంజన్లు, మోటార్ల ద్వారా తోడవద్దని మత్స్యకార సొసైటీ సభ్యులు హెచ్చరించారు. చెరువులో ఇప్పటికే నీటిమట్టం తగ్గిపోవడంతో చేపపిల్లల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చెరువులో లక్షల రూపాయల విలువైన చేపపిల్లలను వదిలిన నేపథ్యంలో నీటిని తోడితే అవి చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధికి ఆధారమైన చేపల పెంపకానికి నష్టం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి చెరువు నీటిని తోడే వారి ఇంజన్లు, మోటార్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని సొసైటీ సభ్యులు స్పష్టం చేశారు. చెరువులో నీటిని కాపాడుతూ చేపపిల్లల సంరక్షణకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.








# బతుకమ్మ వేడుకల్లో సౌకర్యాలు కల్పించారు

## జనంసాక్షి వార్తా కథనంతో స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 16 (జనంసాక్షి):
బతుకమ్మ వేడుకల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయంటూ జనం సాక్షిలో ప్రచురితమైన వార్తకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో తాగునీరు, సౌండ్ సిస్టమ్ వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వెలువడిన కథనంపై అధికారులు స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.
వార్తతో కదిలిన అధికార యంత్రాంగం
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా, వేడుకల్లో కనీస సౌకర్యాల కొరతపై జనం సాక్షి ప్రజల తరఫున ప్రశ్నించింది. ఈ కథనంపై స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంబంధిత ఏర్పాట్లపై దృష్టి సారించడంతో వేడుకలకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.



## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగస్వామి యాదవ్



చౌటుప్పల్ అక్టోబర్ 16 (జనంసాక్షి)
మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎర్రగోని లింగస్వామి యాదవ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ బలోపేతానికి కీలకమైన ఈ బాధ్యతను అప్పగించినందుకు ఆయన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు సమర్పించారు.ఇటీవలే ప్రకటించిన చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నూతన కమిటీలో భాగంగా ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా ఎర్రగోని లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మరియు పార్టీ అగ్రనాయకత్వం దిశానిర్దేశంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ సెక్రెటరీగా ఓర్సు శ్రీజ రాజు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు

చౌటుప్పల్: అక్టోబర్ 15(జనం సాక్షి)
చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా నియమితులైన ఓర్సు శ్రీజ రాజు గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఓర్సు శ్రీజ రాజు మాట్లాడుతూ "పార్టీ కోసం నా శ్రమను గుర్తించి, నా మీద నమ్మకంతో సముచిత స్థానం కల్పిస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా నియమించినందుకు మునుగోడు అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇప్ప వెంకటేష్

చౌటుప్పల్ అక్టోబర్ 15(జనం సాక్షి)
మున్సిపల్ కాంగ్రెస్ నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు గాను నూతన ప్రధాన కార్యదర్శి ఇప్ప వెంకటేష్ చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇప్ప వెంకటేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ,కమిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ,నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



సంస్థాన్ నారాయణపురం. అక్టోబర్ 16. (జనంసాక్షి): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాలకవర్గం,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ, వార్డు సభ్యులు పందుల యాదగిరి గౌడ్, సింగం బిక్షపతి, సూర పెల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కరాచారి, పట్నం బాలకృష్ణ గౌడ్, సభావత్ రఘు నాయక్, నీళ్ల అనిత శంకర్, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగ ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరు శీను, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు శంకర్, టీఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి రాములు సాగర్, చేనేత సహకార సంఘం డైరెక్టర్ దువ్వ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ లింగస్వామి, గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా లక్ష్మీప్రభ

### పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా త్రిపురనేని లక్ష్మీప్రభ

### హర్షం వ్యక్తం చేసిన సంఘం నాయకులు। ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి కృతజ్ఞతలు



పెద్దవూర అక్టోబర్ 16 జనంసాక్షి
పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా త్రిపురనేని లక్ష్మీప్రభ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎల్.ఎఫ్.ఎల్. ప్రధానోపాధ్యాయు రాలిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యా రంగంలో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది.ఆమె నియామకం పట్ల పిఆర్‌టియు మండల, జిల్లా మరియు రాష్ట్ర కమిటీ బాధ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మీప్రభ నాయకత్వంలో మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీప్రభ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బృహత్తర బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర నాయకత్వానికి మరియు సహచర ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం, పాఠశాలల బలోపేతానికి తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

# జనగణన రెండో దశపై శిక్షణ




**సూర్యాపేట (జనంసాక్షి):** జనగణన 2027 రెండో దశలో భాగంగా జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు సూర్యాపేట జిల్లాలో ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ప్రతి గణన గృహంలోని ప్రతి వ్యక్తిని తప్పనిసరిగా నమోదు చేయడం,కచ్చితమైన జనాభా వివరాల సేకరణ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు.మొదటి దశలో ఏర్పాటు చేసిన హౌస్‌లిస్టింగ్ బ్లాకులను రెండో దశ జనాభా గణనకు అనుగుణంగా ఈబీలుగా మార్చడం, జనాభా, పనిభారం ఆధారంగా అవసరమైన చోట సబ్ ఈబీలను ఏర్పాటు చేయడం, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు తగిన విధంగా విధులు కేటాయించడం గురించి వివరించారు.ప్రతి ప్రాంతం పూర్తిస్థాయిలో గణన పరిధిలోకి వచ్చేలా బ్లాకుల సరిహద్దులను పరిశీలించి, ఎలాంటి ప్రాంతం, వ్యక్తి గణనలో మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జనగణన 2027లో డిజిటల్ విధానం కీలక పాత్ర పోషించనుంది.మొబైల్ యాప్ ద్వారా సమాచార నమోదు, సీఎంఎంఎస్ పోర్టల్‌లో సిబ్బంది వివరాలు, పనుల పురోగతి పర్యవేక్షణ, డేటా నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు.డిజిటల్ విధానం ద్వారా సమాచార సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు, సమయపాలన, సమాచార కచ్చితత్వాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు.జనాభా గణన ద్వారా లభించే ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది మార్గదర్శకాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జనగణన ఇన్‌చార్జి ఎస్లావత్ హోబాలాల్ పర్యవేక్షించగా, శిక్షకులు జంగయ్య శిక్షణ అందించారు. జనగణన రెండో దశ విజయవంతం కావడానికి బ్లాకుల సరైన ఏర్పాటు, సిబ్బందికి స్పష్టమైన బాధ్యతల కేటాయింపు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని శిక్షణలో వివరించారు.



# ఎండోమెంట్ పరిధిలోకి చింతలపాలెం సీతారామచంద్ర ఆలయం

## దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సంప్రోక్షణ, పూజలు, యజ్ఞాలు

**తిరుమలగిరి (సాగర్), అక్టోబర్ 16 (జనంసాక్షి):** చింతలపాలెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నట్టు ఈ ఓ ఇంద్రసేనారెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా శుక్రవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి.

**నెలరోజులుగా జరగని పూజా కార్యక్రమాలు**

సెప్టెంబర్ 14న గ్రామంలో జరిగిన ఓ ఘటనలో ఇక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అయ్యగారు మృతి చెందడంతో అప్పటి నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిలిచిపోయాయి. దీంతో గ్రామస్థులు నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ అధికారులను ఆశ్రయించారు. స్పందించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్, తిరుమలగిరి మండల దేవాదాయ శాఖ అధికారులు ఆలయాన్ని సందర్శించి అక్కడి దేవాలయ పరిస్థితులను పరిశీలించారు.

**28 ఎకరాల దేవుని మాన్యం ఎండోమెంట్ పరిధిలోకి?**

సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి సంబంధించిన సుమారు 28 ఎకరాల మాన్యం భూమిని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో అయ్యగారు శ్రీ సాయి చరణ్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను పునఃప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్, అసిస్టెంట్ సాంబయ్య, మాజీ సర్పంచ్ యలమాల చినరామయ్య, వర్ధపాక రాజాలు, విడుదల నారాయణ, గుండాల సైదారావు తదితర గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో పూజా కార్యక్రమాలు తిరిగి ప్రారంభం కావడంతో చింతలపాలెం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి, పూజా కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలకు, దేవాదాయ శాఖ అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# దుర్గామాత పూజల్లో పాల్గొన్న మార్కెట్ డైరెక్టర్ బొడిగే నరసింహ గౌడ్

**జనంసాక్షి అక్టోబర్ (16)ఆత్మకూరు (ఎం)**

మండలం లో ని లింగరాజుపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ నడుమ వైభవంగా సాగుతున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగే నరసింహ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన చండీయాగాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. లోక కల్యాణం, గ్రామాభివృద్ధి, మరియు రైతాంగం సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ చండీయాగం నిర్వహించినట్లు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# అభంగాపురంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**మాడుగులపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి):** అభంగాపురం గ్రామంలో శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సుమారు 1,000 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దోసకాయల అశోక్, జవాజి వంశీ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్లుగా యువత ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తూ అన్నదానం, బోనాలు, కుంకుమార్చన వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# తుల్జా భవాని ఆలయంలో బీల్యా నాయక్ ప్రత్యేక పూజలు

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**చింతపల్లి, అక్టోబర్ 16 (జనంసాక్షి)**

చింతపల్లి మండలం పాలెం తండాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతావత్ బీల్యా నాయక్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ.. తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భక్తిభావం పెంపొందడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉడుత అక్రం యాదవ్, జైపాల్ నాయక్, నేనావత్ రాము నాయక్, భీమా నాయక్, పరమేశ్ నాయక్, విజయ్, హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కనకదుర్గమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొల్లి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.దేవి నవరాత్రులు అంటేనే శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని పూజించే గొప్ప పండుగని అన్నారు.తొమ్మిది రోజులపాటు నిష్టగా అమ్మవారిని పూజించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొల్లి నాగకృష్ణ ప్రసాద్, డాక్టర్ యశ్వంత్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలోని 48వ వార్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని ముఖ్య రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించాలని సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, నమోదు సమయంలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి సహాయ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పట్టభద్రులంతా ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.